నిర్వాసితులకు అండగా 'వైఎస్సార్‌సీపీ'

- విలీన గ్రామాల్లో అభివృద్ధి ఫలాలు
- రాష్ట్ర మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్
- 79వ వార్డులో విస్తృత ప్రచారం



79వ వార్డు జాబిలీహిల్స్‌లో హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



ర్యాలీలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు (ఇన్‌సెట్) శనివాడలో ప్రచారం చేస్తున్న అమర్‌నాథ్

అగనంపూడి: విలీన గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు నిర్వాసితులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలిచిందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి, గాజువాక వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 79వ వార్డు శనివాడ వేపచెట్టు, జాబిలీహిల్స్, షిర్డీ సాయినగర్, ఇస్పాత్‌నగర్, గళ్లవానిపాలెం ప్రాంతాల్లో శుక్రవారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు ఉపాధి, కాలనీల అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్లే సాధ్యమైందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణపై వైఎస్సార్‌సీపీ ఆరంభం నుంచి ఒకే మాటపై నిలిచిందన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగ సంస్థగా కొనసాగించడంతో పాటు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హారతులతో స్వాగతం పలికారు. వార్డు ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, ఎన్నికల ఇన్‌చార్జి గొల్లవిల్లి నరసింగరావు, వైఎస్సార్‌సీపీ గాజువాక అధ్యక్షుడు బొడ్డ గోవింద్, జేసీఎస్ గాజువాక క్లస్టర్ కో–ఆర్డినేటర్ వాడపల్లి రామచంద్రరాజు, వార్డు నాయకులు గుర్రం శ్రీను, జెర్రిపోతుల సోమునాయుడు, మామిడి శ్రీను, రాము, గెద్దాడ సత్యవతి, గళ్ల గణపతి, తమ్మిన శ్రీహర్ష, నెల్లి శ్రీనమ్మ, లక్ష్మీ ప్రసన్న, పండూరి రాజు, మామిడి కనకరాజు, శిరీష, గళ్ల కిరణ్, బొరయ్యానాయుడు, గెద్దాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



69వ వార్డులో ప్రజలకు అభివాదం చేస్తున్న గుడివాడ అమర్‌నాథ్

69వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శుక్రవారం సాయంత్రం 69వ వార్డు హరిజన జగ్గయ్యపాలెం, వెంకటేశ్వర కాలనీ, షీలానగర్‌లలో ప్రచారం నిర్వహించారు. వందలాది మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనతో అడుగు కలిపారు. పలు ప్రాంతాల్లో మహిళలు అమర్‌నాథ్‌కు హారతిచ్చి స్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి, పార్టీ కరపత్రాలనందించి, వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పాలన కోసం మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ప్రచారంలో యువకులు, మహిళలు అమర్‌నాథ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. పలు చోట్ల చిరు వ్యాపారుల వద్దకు వెళ్లి పార్టీ కరపత్రాలను అందజేశారు. 69వ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు ఈగలపాటి యువశ్రీ, కమరున్నీసా బేగం, జి.వి.కృష్ణారావు, బోగాది అప్పారావు, బుజ్జి, మానిటరింగ్ కమిటీ మెంబర్ బోనెల జోసెఫ్, వీర్రాజు, పెట్ల అప్పారావు, శివ, రామాంజనేయులు, కె.సన్యాసిరావు, సుందర్రావు, పాలు నాయుడు, సంతోష్, మళ్ల కుమార్, అధికార శ్రీను తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారికి కరపత్రం అందిస్తున్న అమర్‌నాథ్

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

గాజువాక : ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యవర్గంలో గాజువాక నియోజకవర్గానికి చెందిన పలువురిని వివిధ పదవుల్లో నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవర అప్పారావు, కార్యదర్శులుగా కొత్తపల్లి నాగరాజు, జాన్సన్ ఆర్నాల్డ్, సంయుక్త కార్యదర్శిగా అరసాడ శంకరరావు నియమితులయ్యారు.

- వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడుగా కొసిరెడ్డి గణేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



స్వామి సన్నిధిలో మంత్రి అమర్‌నాథ్, ఆలయ కమిటీ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు రాజీవ్‌నగర్ కొండపై శ్రీ పంచముఖ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి, వైఎస్సార్ సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ హాజరై, స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. స్వామిని దర్శించుకున్న వారిలో వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్, మొల్లి చిన్న తదితరులున్నారు.

వై జంక్షన్ ఎస్ఎస్టీ పాయింట్‌లో అబ్జర్వర్ తనిఖీ



ఎస్ఎస్టీ పాయింట్‌లో వివరాలను తెలుసుకొంటున్న అబ్జర్వర్ అక్తా జైన్

గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్థానిక వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్‌టీ) పాయింట్‌ను రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు అక్తా జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అక్కడ విధులు నిర్వహిస్తున్న టీమ్ లీడర్, జీవీఎంసీ రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్.రామనారాయణను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వై జంక్షన్‌లో వాహనాల తనిఖీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట గాజువాక జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, సీనియర్ అసిస్టెంట్ సింహాచలం తదితరులున్నారు.

బూత్ కమిటీ ఏజెంట్లు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీ విజయంలో బూత్ కమిటీ ఏజెంట్లదే కీలక పాత్ర అని గాజువాక క్లస్టర్–3 మండల అధ్యక్షుడు ఎస్ఎండీ గౌస్ అన్నారు. చట్టివానిపాలెంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 67, 68, 69, 70 వార్డుల బూత్ కమిటీ ఏజెంట్లకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 87వ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, 67వ వార్డు ఇన్‌చార్జి, గాజువాక మహిళా అధ్యక్షురాలు పల్లా చినతల్లి, జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ పూర్ణానంద శర్మ, 68వ వార్డు అధ్యక్షుడు వరదాడ వెంకటరమణ, నగర ప్రధాన కార్యదర్శి సంధ్రాన నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌కు వర్తక సంఘం మద్దతు



గాజువాక వర్తక సంఘం నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్



సమావేశానికి హాజరైన వర్తకులు, కలాసీలు

పెదగంట్యాడ: గాజువాక వర్తక సంఘం నాయకులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తిప్పల నితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక వర్తక సంఘం ప్రతినిధులు, కలాసీలతో బీసీ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. గాజువాక వర్తక సంఘానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కలాసీలకు అండగా ఉంటానని తెలిపారు. వర్తక సంఘం నాయకులు అమర్‌నాథ్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, వైఎస్సార్ సీపీ గాజువాక నియోజకవర్గ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, ఉరుకూటి చందు, నాయకులు దొడ్డి రమణ, గొందేశి మహేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి, నాగేశ్వరరావు, కొల్లా గుప్తా, కులుకూరి మంగరాజు, పూసర్ల వెంకటేష్, కేసారపు సతీష్, నంబూరి జగన్నాథరావు, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలంతా వైఎస్సార్‌సీపీ వెంటే..

పెదగంట్యాడ: ముస్లింలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో గౌరవమని గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. వారికి అన్ని రంగాల్లోనూ ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని ముస్లింలతో శుక్రవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో అమర్‌నాథ్ మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో సుమారు 20 వేల నుంచి 25వేల వరకు ముస్లింలు ఉన్నారని, వారంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉండడం శుభ పరిణామన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు పెద్ద పీట వేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, ఈ ఎన్నికల్లో తనతో పాటు విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు గాజువాక నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి తమకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్



సమావేశంలో పాల్గొన్న ముస్లింలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా నడుస్తున్నారన్నారు. రాజకీయ రంగంలోనూ ముస్లింలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఏడుగురు ముస్లింలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ, టీడీపీ, జనసేన ప్రయత్నాలు చేస్తున్నాయని, అటువంటి నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, ఖాదర్, రియాజ్, బడే బాబు, రుక్బంద్, షఫీ, షేక్ అబ్దుల్, రంబ నారాయణమూర్తి, బ్రహ్మానందరెడ్డి, మంత్రి శంకరనారాయణ, చిక్కా సత్యనారాయణ, తాటికొండ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

అగనంపూడి: సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచారాలు ఊపందుకున్నాయి. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.

- 87వ వార్డు వడ్లపూడి పాఠశాల ఎదురు వీధుల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇల్లపు రాము ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని కోరారు. ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొండా గోవిందరాజులు, జెర్రిపోతుల ఆదినారాయణ, ఈశ్వరరావు, కర్రి నాగేశ్వరరావు, సేనాపతి సింహాచలం, ఇందల సోమునాయుడు, కనకలక్ష్మి పాల్గొన్నారు.
- కణితి, వడ్లపూడి నిర్వాసిత కాలనీల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉడుపల వీధి, దుర్గాలమ్మ వీధుల్లో గడప గడపకు వెళ్లి కరపత్రాలు అందించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స ఝాన్సీ, గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శృంగవరపు బ్రహ్మాజీ, పరుపుల సత్తిబాబు, కెల్లా అప్పలరాజు, కోమటి రమాదేవి, బద్దెం రమణ, కోలా దేముడు, కె.చంద్రమ్మ, కె.ఉమా, నీరజ, దేవి, సత్యవతి, రేవతి పాల్గొన్నారు.
- కణితి వైశ్య వీధి, పద్మశాలి వీధుల్లో వైఎస్సార్‌సీపీ గాజువాక మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాజువాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం జరగాలన్నా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాలి ఆనంద్, ముద్దపు దామోదర్, పిన్నింటి సంతోష్, ఆడారి శ్రీను, దబ్బాల సత్తిబాబు, జెర్రిపోతుల ఈశ్వరరావు, దాకా వరకృష్ణ, ముద్దపు కిరణ్ పాల్గొన్నారు.



వడ్లపూడిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇల్లపు రాము



వడ్లపూడి నిర్వాసిత కాలనీల్లో ప్రచారం చేస్తున్న కోమటి రమాదేవి

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి

అగనంపూడి: 87వ వార్డు 65, 81 పోలింగ్‌స్టేషన్ల పరిధిలోని నాయి బ్రాహ్మణ వీధి, రజక వీధి, ఏకలవ్య వీధి, లక్ష్మీపురం కాలనీల్లో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కోమటి రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వడ్లపూడి ఈశ్వరరావు, ఎస్.పాపారావు, వి.వెంకటరావు, కె.పారిపల్లి, డి.అప్పారావు, కె.లక్ష్మి, వి.సన్యాసిరావు, డి.రమణ తదితరులు పాల్గొన్నారు.

16 నామినేషన్లకు ఆమోదం

- ఐదు తిరస్కరణ

గాజువాక : నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు దాఖలైన నామినేషన్లలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఐదు నామినేషన్లు తిరస్కరించారు. ఇక్కడ దాఖలైన 21 నామినేషన్లలో వివిధ పార్టీలకు డమ్మీ అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ఎం.రాంబాబు (సీపీఎం), పల్లా కార్తీక్ యాదవ్ (టీడీపీ), రంగూరి హిమగౌరి (వైఎస్సార్‌సీపీ) నామినేషన్లతో పాటు నామినేషన్ల పత్రాలపై సరైన అటెస్టేషన్లు లేని కారణంగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పెబ్బిలి సత్యనారాయణ మూర్తి, జనవాహిని పార్టీ అభ్యర్థి చోడవరపు శంకర్ నామినేషన్లను తిరస్కరించినట్టు రిటర్నింగ్ అధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. నామినేషన్ల పరిశీలనను శుక్రవారం నిర్వహించారు. పరిశీలన అనంతరం 16 మంది అభ్యర్థులకు చెందిన నామినేషన్లను ఆమోదించారు. కాగా, సోమవారం వరకు ఉపసంహరణలకు అవకాశం ఉంది. గడువు ముగిసిన తరువాత ఎంత మంది బరిలో ఉన్నారన్నది స్పష్టమవుతుంది.

ప్రభుత్వరంగ సంస్థలే ఆయువుపట్టు

అగనంపూడి: దేశానికి ఆయువుపట్టు వంటి ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనుకోవడం సరికాదని ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకుడు యు.రామస్వామి అన్నారు. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 1170వ రోజు ఆయన మాట్లాడారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వరంగ సంస్థను కేంద్రం అమ్మజూపితే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఘటించాలని కోరారు. లేకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, వ్యతిరేక విధానాలు గొడ్డలిపెట్టు వంటివన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నీ ఒకరిద్దరి చేతుల్లో పెట్టాలనుకుంటే ఉప్పెన తప్పదని, ఆ ఉప్పెనలో కేంద్ర పాలకులు కొట్టుకుపోతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.



శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు

వేంకటేశ్వర స్వామి ఆలయంలో 'మధుబాల' షూటింగ్

పెదగంట్యాడ: వుడా కాలనీ వినాయకనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం షూటింగ్ సందడి నెలకొంది. ఆలయం ప్రాంగణంలో 'మధుబాల' చిత్రానికి సంబంధించిన ముహూర్తపు సన్నివేశాన్ని శుక్రవారం చిత్రీకరించారు. 'తస్మాత్ జాగ్రత్త' చిత్ర దర్శకుడు ఉదయ్ కుమార్ కెమెరా స్విచాన్ చేయగా, మరో డైరెక్టర్ దేవకార్ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా దర్శకుడు భూక శివ, రచయిత జీవన్ జీఆర్ మాట్లాడుతూ ఇది ఓ ప్రేమకథా చిత్రమన్నారు. నర్సీపట్నంలోని ఓ చిన్న పల్లెలో చిత్రాన్ని చిత్రీకరిస్తామని చెప్పారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామన్నారు. గోపీ కృష్ణ హీరోగా, శివ ప్రసన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి నిస్సీ సంగీతం అందిస్తున్నారు.



ఆలయ ఆవరణలో షూటింగ్ సన్నివేశం

'ఫర్ ఫ్యామిలీస్' చిత్రం ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్‌లోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో ఫర్ ఫ్యామిలీస్ సినిమా షూటింగ్ ప్రారంభించారు. నటులు సన్ని, రవి ప్రకాష్, యాంకర్ శ్యామలపై సన్నివేశాన్ని చిత్రీకరించారు. ప్రారంభ కార్యక్రమం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్ రెడ్డి, ఎస్టీబీఎల్ ప్రాజెక్ట్స్ అధినేత బాలాజీ చేతుల మీదుగా జరిగింది. చిత్ర దర్శకుడు భాను మాట్లాడుతూ ఇది పూర్తి వినోదాత్మక కుటుంబ కథాచిత్రమని, నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ ప్రధానపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. డీడీ మూవీస్ బ్యానర్‌లో టి.సంతోష్ నాయుడు, జి.డియర్ దినేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. భాను మొగలిపువ్వు నూతన దర్శకుడిగా పరిచయం అవుతున్నాడని తెలిపారు.



కెమెరా స్విచ్ ఆన్ చేస్తున్న తిప్పల దేవన్ రెడ్డి

స్క్రాప్ వ్యాను దగ్ధం

అక్కిరెడ్డిపాలెం: స్క్రాప్ వ్యాను దగ్ధమైన సంఘటన రాంనగర్‌లో చోటుచేసుకుంది. గాజువాక ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం అక్కయ్యపాలెం నుంచి ఐరన్ స్క్రాప్‌తో వ్యాను రాంనగర్‌లోని స్క్రాప్ ఇండస్ట్రీస్‌కు వస్తుంది. ఈ సమయంలో వ్యాను నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వ్యాను డ్రైవర్ వ్యాను వదిలి దూరంగా వెళ్లి పోయాడు. వ్యాను పూర్తిగా దగ్ధమైందని ఎస్‌ఐ తెలిపారు.



దగ్ధమవుతున్న వ్యాను

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆర్ఎల్‌సీకి ఫిర్యాదు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో విద్యుత్ ఛార్జీల పెంపుపై గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర రీజనల్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్‌సీ)కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి స్టీల్‌ప్లాంట్ చెల్లించే విద్యుత్ ఛార్జీలను టౌన్‌షిప్ క్వార్టర్లలో ఉండే ఉద్యోగులు కూడా చెల్లించాలని ఇటీవల యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులపై ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో గుర్తింపు యూనియన్ ఈ మేరకు ఫిర్యాదు చేసింది. త్రైపాక్షిక ఒప్పందం మేరకు రాయితీతో కూడిన విద్యుత్ ఛార్జీలు తీసుకుంటున్నారని తెలిపారు. యాజమాన్యం కార్మిక సంఘాలతో ఎటువంటి చర్చలు లేకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ అంశంపై యాజమాన్యానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని యూనియన్ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ క్వార్టర్స్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కోరుతూ స్టీల్ ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) ఎస్.సి. పాండేను శుక్రవారం కలిసి, వినతిపత్రం అందజేశారు. ఉక్కు పరిశ్రమలో సొంతంగా విద్యుత్ తయారు చేసుకోవడం వల్ల అందులో పనిచేసే ఉద్యోగులకు రాయితీతో కూడిన విద్యుత్ ఇవ్వడానికి జాతీయ స్థాయి ఉక్కు పరిశ్రమలో ఒప్పందం జరిగిందన్నారు. అయితే యాజమాన్యం ఆ ఒప్పందానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే చార్జీలను చెల్లించాలంటూ జారీ చేసిన ఉత్తర్వులు అన్యాయమన్నారు. వెంటనే ఆ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, దేముడు, ఎస్.ఎ.నాయుడు, డి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ పాండేకు వినతిపత్రం అందిస్తున్న ఇంటక్ నాయకులు

వెలమలకు రాజకీయ ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్, చిత్రంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

పెదగంట్యాడ: వెలమ సామాజిక వర్గానికి చెందిన వారికి రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామని గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. స్థానిక బీసీ రోడ్డులోని టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో వెలమ సామాజిక వర్గ ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వెలమల ఆదరణ, అభిమానం ఎన్నటికీ మరువలేమన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ తన కుటుంబానికి వెలమలతో ఎంతో అనుబంధం ఉందన్నారు. వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపిస్తే వెలమలకు అన్ని రకాలుగా ప్రాధాన్యం ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి తమకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, గాజువాక అదనపు పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు, రొంగలి జగన్నాథం, రాజాన వెంకటరావు, చీకటి సత్యనారాయణ, మొల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశానికి హాజరైన వెలమ సామాజిక వర్గీయులు